- శివనామ స్మరణతో మార్మోగిన 'బుగ్గ' ఆలయం
- పోటెత్తిన భక్తజనం
- కార్తిక దీపాలు వెలిగించిన మహిళలు
- వన భోజనాలతో కిటకిటలాడిన ఆలయ పరిసరాలు

# భక్తి పారవశ్యం


నాగన్న పుట్ట వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు


భక్తజన సందోహంగా బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం

మంచాల, డిసెంబర్ 10 : బుగ్గ జాతరకు ఆదివారం భక్త జనం పోటెత్తారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆదివారం సెలవు దినం కావడంతో నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. 13వ రోజు కూడా ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. కుటుంబసమేతంగా స్వామి వారి సన్నిధానంలోని గుండంలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ సమీపంలోని నర్సింహ బాబా, నాగన్న పుట్టతో పాటు కబీర్‌దాస్ మందిరాన్ని దర్శించుకున్నారు. ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున వాహనాల్లో జాతరకు చేరుకోవడంతో ఎటు చూసినా రెండు కిలోమీటర్ల మేర వాహనాలతో నిండిపోయాయి. వందలాది మంది భక్తులు కుటుంబసమేతంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. మహిళలు ఆలయ ఆవరణలో కార్తిక దీపాలను వెలిగించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్ని సౌకర్యాలు కల్పించారు. పలు శాఖల అధికారులు కూడా సెలవు రోజు అయినా భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. సీఐ కాశీవిశ్వనాథ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూశారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇబ్రహీంపట్నం నుంచి భక్తుల సౌకర్యార్థం రామలింగేశ్వరస్వామి ఆలయం వరకు ఆర్టీసీ బస్సులను నడిపిస్తున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు అక్కడే వండుకొని భోజనాలు చేశారు.


ఆటవస్తువులను కొనుగోలు చేస్తున్న చిన్నారులు


శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు


కార్తిక దీపాలను వెలిగిస్తున్న మహిళలు


కుటుంబసమేతంగా సత్యనారాయణస్వామి వ్రతాల్లో పాల్గొన్న భక్తులు


పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పండితులు

## 'చందిప్ప'లో ప్రత్యేక పూజలు

శంకర్‌పల్లి, డిసెంబర్ 10 : కార్తిక మాసం సందర్భంగా శంకర్‌పల్లి మండలంలోని చందిప్ప గ్రామంలో గల మహిమాన్విత మరకత శివాలయంలో ఆదివారం రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, లక్ష తులసి అర్చన ఘనంగా నిర్వహించారు. కాలభైరవుడికి రుద్రాభిషేకం నిర్వహించారు. శ్రీశైలం అడవులనుంచి తెచ్చిన 108 రకాల మూలికలతో కూడిన మూలికాభిషేకం, వెయ్యి లీటర్ల పంచామృతాభిషేకం, 100 కిలోల పసుపు కుంకుమలతో గౌరీ శంకర అభిషేకం, విశేష సువర్ణాభిషేకం, 100 కిలోల భస్మాభిషేకం, 200 కిలోల పండ్లాభిషేకం, కోటి పుష్పాభిషేకం నిర్వహించారు. 11వ శతాబ్దం చాణుక్యుల కాలం నాటి బ్రహ్మ సూత్రం గల మరకత శివలింగం ఆలయానికి భక్తులు ఉదయం నుంచి పోటెత్తి కార్తిక దీపాలను వెలిగించి మొక్కులను చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు కార్తిక మాస వన భోజన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సదానందంగౌడ్ పాల్గొన్నారు.


కోటి బిల్వార్చనలో భాగంగా పూజలు చేస్తున్న పూజారులు


జాతరలో హార్మోనియం అందజేస్తున్న బిషప్‌లు ఎన్.ఎల్ కరకర, డానియేల్


శిలువ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న భక్తులు


జాతరలో రంగుల రాట్నం

# ముగిసిన మెథడిస్టు జాతర


జాతర ప్రాంగణంలో డాగ్స్‌తో తనిఖీ


ప్రార్థన చేసేందుకు హాజరైన భక్తులు

ధారూరు, డిసెంబర్ 10 : ధారూరు మండల పరిధిలోని ధారూరు స్టేషన్-దోర్నాల్ గ్రామాల మధ్య ప్రతిఏటా నిర్వహించే ధారూరు మెథడిస్టు జాతర ఆదివారంతో ముగిసింది. 6 రోజులుగా నిర్వహించిన జాతరకు తెలంగాణతోనే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తదితర ప్రాంతాలనుంచి తండోపతండాలుగా తరలివచ్చారు. ఆదివారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేసి కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గతంలో ఉన్న మొక్కులను చెల్లించుకున్నారు. జాతరకు గత ఏడాదికంటే తక్కువ భక్తులు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. యాత్రికుల కోసం వికారాబాద్, తాండూరు డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడిపారు. వాహనాల పార్కింగ్ నుంచి జాతర వరకు నిర్వాహకులు ఉచితంగా ఆటోలను నడిపారు. ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం గీతాలాపన భక్తిగీతాలను ఆలపించారు. ఏసుప్రభువుకు మేకలు, కోళ్లు, తొర్రెలను దానంగా ఇచ్చారు. జాతర ప్రాంగణంలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఎస్పీ కోటిరెడ్డి ఆదేశానుసారం డాగ్‌స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీం అధికారులు తనిఖీలు నిర్వహిం


కొవ్వొత్తులు వెలిగిస్తున్న భక్తులు